
ఓం శ్రీసాయిరాం

శ్రీసాయి సుదర్శనగీత



# లయ పటలం

ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివహరి ఓం

శ్రీసాయి సుదర్శన గీత

## పంచదశ అధ్యాయము — పురుషోత్తమ యోగము

### (1) (22-11; ఎనభైఐదవ రోజు)

| | |
|---|---|
| 1. | కాలము నాపలేవు కర్మము  నోపలేవు కాలుడు రాకముందే కనుగొను హరునో గురునో |

### (2) (23-11; ఎనభైఆరవ రోజు)

| | |
|---|---|
| 2. | ఆకస మంటే తారలన్ లెక్క పెట్టంగ వచ్చునేమో లెక్కపెట్టంగ లేను నీ వక్ర బుద్ధులన్, సక్రమంబున నేదయినన్ ఆలోచించ నేర్తువని నా ఆశ ఆకాశమంటె కాని సక్రమంబున నేను సరిదిద్ద చూచిన అపమార్గాల పోవు నీ బుద్ధిని మార్చలేరెవరు....! |
| 3. | లెక్కకు మీక్కుటంబయి మక్కువ నేనేదో చెప్పితి సవ్య మార్గాన నడిచిన శ్రీహరి పాదముల్ పొందెదవు....! |
| 4. | అప మార్గంబులు పట్టి — అధోలోకాల కేగెదవు అది నీ పని. నాముద్దుల ఖని, నిను గని చెప్పితి నా ప్రియశిష్య! |

| | |
|---|---|
| 5. | కాలం మారెననుచు కాకి కబురేమిటికి ఈ నాటికి, ఆ నాటికిన్ కాలము కాదు మారినది, మారినది నీ కాయమే..! |
| 6. | మది మారకుండ అప్పటి నుండి నిప్పటి వరకు మారనిది నీ వక్ర బుద్ధులే!<br>ఒక్కసారైనన్ ఆ అపవర్గ మార్గమున పోయినది నీ బుద్ధి అని ఒప్పుకుందువే....! |
| 7. | నీ కర్మము దీర్పలేని నా కాలము నేల నాడిపోసెదవు ధర్మము తప్పకు దరి జేరు దారి దగ్గరై  ఉండె<br>చీకటి రాత్రులు వచ్చెనని ఆ కూకటి కూత లేమిటికి....! |
| 8. | కుళ్ళి కుళ్ళి మరి ఏడుపు ఏటికి... చీకటి వెనుకన్ వెన్నెలయే రాదా..వచ్చెన్ పో,<br>పడి పడి ఆ తుళ్లింత లేటికి? ఊరకుండగ లేవా....! |
| 9. | శిష్యా! నీ కెంతని బోధించితిన్ ఇసుమంతన్ సునిశిత బుద్ధి లేదే చెప్పిన మాటలు చెప్పనిక స్థిత ప్రజ్ఞత నొందుము..! |
| 10. | అస్థిరమైన బతుకులకై స్థిరమైన నీ ఆత్మ కలత పడనేల?  కర్మములు, ధర్మములు<br>సుఖంబులు దుఃఖంబులు నీ గత జన్మ కర్మ ఫలంబులే కాని ఏడవకు ఎవరిచ్చినవి కావు....! |
| 11. | మరి జన్మకు ఏడవ బోవు మరి నే చెప్పిన సుద్దులు, బుద్దులు పెడచెవిన పెట్టక నుంటివేమి? సద్యోజాత సంభవుండవై చేరుదువు గదా సాయినాథుని పదముల్ బెరా.. ఇలన్ శాంతి కన్నన్ సౌఖ్యమున్నదే....! |
| 12. | నీ మానస సరోవర మందు పడనీయకుము పాపపు నీడలన్ ఆశలన్, కాంక్షలన్, నీ జానెడు పొట్టకింత బువ్వ పుట్టకపోదా నా పదముల్ చేర నే పెట్టక పోదునే... నన్ను నమ్మిన వారి క్షేమము కాంక్షింతునే నెపుడున్....! |
| 13. | దుష్కృత్యములు దునుమాడి మోక్షగామివై నుండ నెన్నడు నేర్తువే? నీ మది కల్లోలిత ఆశ నిరాశుల<br>తరంగములు తాక నీకు దుఃఖతరంగములై అవి పెడ త్రోవ పట్టించునే గాని, చూపునా దివ్యపథములు....! |
| 14. | సాయి సర్వం అని నమ్మి చేసెదవేమి, కర్మల నీ కంటవు ధర్మ నిరతుడైన సాయి పదముల్<br>నీ జీవిత సంగ్రామ మందున్ రథచోదకుండనై నడిపింప కళ్లాలు ఇవ్వ కలత చెందెద వేల....! |
| 15. | పద, పద శ్రీహరి పదముల చెంత నీ చింతలు బాపవేల? శాంతి కంటే సౌభాగ్యంబున్నదే? |
| 16. | అది కానలేని సంసార సంద్రములన్ మునగంగ ఇక భువి దాటింతున్ ననున్ ఇంకన్ నమ్మలేని<br>అధమాధమ మానవ! మానవా! చిన్ని శిష్యా, చింతల నొదిలి నిచ్చింతుడవై నిర్మలమతివై నుండు....! |
| 17. | ఇదే చెప్పుచుంటి తామస ప్రవృత్తు లేమిటి? తాపసుడవు కాలేవేనాటికైన, తరించ బోవు మార్గమిది కాదు..<br>నీ తామస మొదిలి సాయినాథుని చేరు శాంతి కంటే సౌభాగ్యమున్నదే....! |
| 18. | అహమేటికి, ఆ రాజసమేటికి, నెవడురా కన్నా నినుగన్న తండ్రులకు తండ్రులా<br>ఆ తండ్రులకు తాతను, విశ్వప్రదాతన్ నే సాయినాథుడన్....! |
| 19. | ఈ సాయినాథుడే బిక్షాం దేహి అనుచు మూడిళ్లు బిచ్చ మెత్తి బ్రతికెనే? నీ కేమిటి అహంకారం? నా అంతటన్ లేరనుచు అహంకారములన్ బడిన, నీ తలన్ తన్నిన మేటుల్, రాజుల్, రాజాధిరాజుల్ ఏరిరా ఈనాడు? |
| 20. | పోగాలము వచ్చిన పోయెడి నాడు చేతన్ చిల్లి గవ్వ అయినన్ వచ్చునే? |

| | |
|---|---|
| 21. | ఏటికి ఆ మిడి మేళపు బ్రతుకులు బ్రతక, నడమంత్రపు సిరి<br>నడిమిన వచ్చిన భాంధవుల్, వచ్చుదురా నీ వెంట? ఏరి? ఎక్కడ? చూపుము? |
| 22. | అందల మెక్కిన బ్రతుకులైన బొందలన్ పెట్ట మూడడుగుల నేల చాలునే?<br>ఏరి?  వారి కీర్తి పతాకముల్ ఏవి? ఏల? వేలాది వేల ప్రాణముల్ హరించి<br>సల్పిన సమరముల పాపముల్ వచ్చునే కాని నీవు తరించ మార్గము కాదు....! |
| 23. | తామస రాజ గుణములు వీడిన కొలికి పూసవు గాదె!<br>చెంతనున్నన్, నా పొందున ఉన్న శాంతి సౌభాగ్యముల్ పొందుదువే....! |
| 24. | కడలిన తరంగములు కడప నేర్తునే? నిశ్చిన్తుడవై నీ కర్మల నాకు ఒప్ప చెప్పినన్ నిష్కాముడవై..<br>మోక్ష పదాగామివై, ముక్తుండవుదువు, జీవన ముక్తుండవుదువు మరి ముందర, ముందరకిన్ రా....! |
| 25. | నీ మదిన్ పట్టె మురికిన్ తొలగించు, పంకిలమునన్ నీ మనసు గ్రామ సూకరమౌ బ్రతుకుగాని జ్ఞాన<br>మార్గమందంబోదు, సత్య-సంకీర్ణుడవై నళిని దళంబుపై నీటి బొట్టులా నిలుపుము, నీ కన్నులు తెరచి<br>కాంచుము, సద్యోజోతులన్, సాయినాథున్ శాంతికంటె ఇలన్ సౌభాగ్యమున్నదే..? |
| 26. | పాపపు పనులేటికి చేసెదవు? నీ పిడికెడు పొట్టకు నే పెట్టబోనా?<br>తిట్టిన తిట్టెదనని నేడ్చెదవు! చెప్పిన సూక్తుల్ మది పెట్టక ఉండె నీ నెత్తిన మొట్టెదన్....! |
| 27. | మురిపాల పట్టివి కాదురా నిను ముద్దులు చేయ, నీ పాపపు ముద్దలన్ తొలగించి ముద్దర సుద్దిగ నను జేర్చుకొను |
| 28. | మొట్టిన మొట్టెదనేమో? తిట్టిన తిట్టెదనేమో? అధముల చరిత నీ విప్పటిదాకా,<br>తిన్న తన్నుల్, నిందల్ పడ్డ వేదన కంటె, నేన్ తిట్టిన తిట్లు నీకు మేలు జేయురా? |
| 29. | పచ్చి కుండల్ కాల్చక పేల్చక కుమ్మరి ఆము నుండి బయటకు వచ్చునే సాయినాథుని చేతనబడి..<br>నరిచేతన్ బొందుము పొగిలేదవేటికి? నీ గుబులు పాటు మాని సాయి పదముల్ చేరు?<br>బెరా ఇలన్ శాంతి కంటె సౌభాగ్యంబున్నదే? |
| 30. | ప్రకృతి పొట్టకొట్టి నీ పొట్టకున్ పెట్ట నీ కలవాటేగా? పరుల బ్రతుకుల దునుమాడి నీ పొట్టకు పెట్ట జేసెదవేటికి<br>అధమాధపు పాపపు పనులు....! |
| 31. | నేనాడున్ నీకు పెట్టనంటినా? తిట్టిన తిట్టెదవని ఏడ్తువు గాని నీవు చేసెడి నీ వెధవ పనులు ఏ వెధవల్ క్షమింతు నేర్తురే..! |
| 32. | సర్వం నాకొదిలి మోక్షఫలగామివై చేరుము, శాంతిని కనుము శాంతి కంటె ఇల సౌభాగ్యమున్నదే....! |
| 33. | అహము,  తాపసము, దురాశలు, పేరాశలు పెళపెళ మ్రింగు నిన్ను పిడుగు పాటులై, భగ్గున మండి<br>బుగ్గవుదువే గాని, వచ్చురా నీ వెంట పిడికెడు పుణ్యము నీవు చచ్చు నాడు....! |
| 34. | నాకన్నా! ఈ పాపపు పనులెందుకు చేసెదవు: మానుము, నే ఉన్నా నీ బ్రతుకుకు అండగా, సాయన్న<br>శాంతిగా బ్రతుకు సాయినాథుని జేరు ఇలన్ అంతకంటే సౌభాగ్యంబున్నదే....! |
| 35. | మంచిగ చెప్పి జాసితి దండించి కూరిమిన నా కూర్పు భక్తుడవంటి....! |

| | |
|---|---|
| 36. | రా! రా! రాబిడ్డా! చెడు నడతల నడిచెదవని నీ గడ్డము పట్టి మరి మరి నడిగితి, మరి అడగబోను ఇంకొకసారి, నా పదమంటి 'సరి' అంటివా, సరే సరి, కాదంటివా నీ గతి అధమ గతే శాంతిగా నుండు నిల అంతకంటే సౌభాగ్యమున్నదే....! |

## (3) (24-11; ఎనభైఏడవ రోజు)

| | |
|---|---|
| 37. | నీ బ్రతుకున్ బ్రతుకుట గాక పదిమందిన్ బ్రతికించుటే పురుషార్ధమా....! |
| 38. | భోజ్యము సంభోజ్యమై, పూజ్యుల, అన్నార్తుల, ఆకలిగొన్న సర్వజీవులకున్ మీ ఓపిక కొద్ది సర్ది నిగ్నికిన్ అతిధులకున్, ఓర్మిన పెట్టి ఆకలి తీర్చి ఆపై మిగులునదే భగవత్ అర్పితమంచు భుజించిన వాడే పురుషోత్తముండే, ఇదే పరమార్ధము కాదే....! |
| 39. | నీ వాక్కునన్, చూపునన్, కరములన్, చేతలన్, శృతులన్, స్మృతులన్, స్ఫురణన్, సంస్మరణన్, హరి మయము చేసి సర్వస్వం శ్రీహరి అని తలిచి నువు చేసెడి పుణ్య పాపంబులన్ ఆ పరంధాముని తలచి ఆచరించినన్ నీ కంటంగబోవు పాప పుణ్యములన్ కర్తన్, కర్మన్ సర్వం భరించు ఆ లోకాల భర్త శ్రీమన్నారాయణుండే నిను శీఘ్రము బ్రోతున్! |
| 40. | పండైనన్ ఫలమైనను పరమేశుని కర్పితంబు పరమ ప్రీతిగ నేవొసగన్ ఆపై పదిరెట్ల నీకిచ్చున్ అధిక ఫలములన్, నీ జీవిత సాఫల్యత కల్గన్ పదిమందికిన్ పెట్టి కట్టి కుడపన్ పరమేశుడు మెచ్చి నీకు పట్టము కట్టున్....! |
| 41. | కనుము సర్వజగతిన్ సర్వోన్నతుడై సర్వేశుడు నిండి యుండుటన్ నాది నాదన్న దేది, నీ దేది, కాంచుము సర్వ సృష్టి ఆ జగన్నాధుని దృష్టిన్ కాదే! ఈ భావమే జగతంత నిండి ప్రభావితమైన వాడు నీకు పుష్టిన్ ఇచ్చున్.! |
| 42. | సృష్టిన్ ప్రతి వస్తువు ఆ భగవంతునిదే గదా! భగదర్పిత మనుచు నీ విచ్చున దేది? |
| 43. | సర్వం నాది అయిన నా సొమ్మె నా కిచ్చుట ఔరా! నీ వడ్డీ వ్యాపార గుణముల్ నాడే అనాది నాడే ఆది పురుషునితో మొదలా....! |
| 44. | అలుసున్ చేయగబోకు ఏ ప్రాణిన్ సర్వము నిండియుండు ఆ పరమేశ్వరుండు నీ సొమ్మేటికి, నేటికే ఏదో పెట్టినట్టు ఆ రోదనల్ ఏటికి? ఆ నోటికి ఆ పరుషపు వాక్కులేటికి? |
| 45. | ఏ నాటికే ఏ అల్పజీవితో ఏ అవసర మొచ్చునో కాంచగలేని, నీ కన్నులకున్ కావరపు పొరలు కమ్మె నేటికే? కాంచగ లేవే కమలాకాంతుని పదమున్....! |
| 46. | మంచినన్, మనసునన్, గుణమునన్, గణమునన్, మంటిన్, మింటిన్, సూర్య చంద్రులన్, పంచభూతములన్, గోబ్రాహ్మణులన్, వేదములన్, ధర్మములన్, కర్మలన్, పసివారి నవ్వులన్, పసివాడని పువ్వులన్, ఇలవేల్పులన్, దేవతలన్, నదులన్, యతులన్, పుణ్యతిధులన్, పురుషోత్తముడు నిండి యుండడే ఆ పరమాత్మన్ కనలేని నీవేమి ఉత్తమ పురుషుండవా? |
| 47. | నీ కన్నులు ఇంతలుండ కానీకు అవి అనర్ధము.. కాంచుము, కాంచుము ఆ కమనీయ మూర్తి రామాపతిన్ నీ |

| | |
|---|---|
| | వీనులు వింతల్, విషాదముల్, చెంతన్ చేరనీక విన్పింపుము విన్పింపుము నా విమల చరితముల్....! |
| 48. | కాయము నంత పెంచి సుఖ సౌఖ్యంబులన్ ఎంత ఉంచినన్ కాష్టము చేరుగాదె చేర్చుము శ్రీనాధుని పదముల చెంతన్.! |
| 49. | నాలుకన్ నలుగురిని నిందించి పాపము చేయనేల? ఆ పావన మూర్తి చరితముల్<br>పాడుము పాడుము... పాడి పరమ పదమున్ చేరుము....! |
| 50. | నీ శృతి అపశృతులన్ చేయక శ్రీరమారమణుని శృతులే మీటుము నీ స్ఫురణ శ్రీహరి సంస్మరణ చేయుము నీమతి<br>శ్రీపతి శృతులన్ పదిలపరుచు ప్రతి క్షణమున్ ప్రతి చోటన్, పూటన్ స్మృతిమాత్రమైన కన్పించు నీవు సచ్ఛరితుడవైతే..! |
| 51. | పదే పదే పిలుతునా నాదరికి విసిగించను వేసారితివేమో! ప్రతిసారికిన్ సారె సారెకు<br>నన్ జేరన్ ఎవ్వరన్న, నేనేమి చెప్పంబోను....! |
| 52. | నిముషం దప్పక కంచర గాడిదవలె ఓండ్ర పెట్టుచున్ కంచము ముందర గతికేదవే ఎవరురా!<br>తినబెట్టుటకు రమ్మని నిను పిల్చినదెవరో చెపుమా! అడుగు నీ అంతరాత్మను, ఆది చెప్పు నిత్య సత్యం....! |
| 53. | అంతరాత్మను అడుగున నెట్టి అఘాయిత్యముల్ చేయు అధమ మానవ! ఆ తదుపరి ఆక్రందనల్<br>చేసిన కాని, నీకు చేటు కాలము వచ్చెన్ ఫో  నిను నే జేరదీయన్ బ్రోవ....! |
| 54. | నాకై వచ్చెడి వాడే వచ్చు, భక్తుడై నిచ్చెద నిత్య పదకైవల్యం నా పదముల్ చెంతన్<br>సత్యము ఇది నమ్ము సాయిగీతన్ మది మరి మరి నమ్మి ముక్తుడౌ....! |
| 55. | రా! రా! రా! నను గొలు, రా! రమ్మని రయమున పిలువన్ నా కేటికి ఇది తప్పని వ్యాపార మాయెనా?<br>గడ్డము పట్టి నీ అడ్డాల నాటి నుండి, అగ్గగ్గలాడి నే చెప్పిన మాటలు నీ చెవులకున్ చెడ్డ వాయనే....! |
| 56. | చెఱకున్ తీపిని నమిలి పీల్చిన నాడే రసమాధురిత తెలుసున్, నా నామ గ్రోలకన్, నను చేరకన్..నా నామ<br>సుధా మధురిమల్ నీవేల గ్రోలగ నేర్తువు? ఈ రస మాధుర్యముల్ గ్రోలక ఉండుము చెప్పుందినెడి కుక్కవై..! |
| 57. | ఏ అడవుల పడు తిరుగు ఫో నక్కవై నీకేల భవతారక, తారకమైన రామ రససుధా మాధుర్యముల్<br>ఫో వచ్చెడి వాడే వచ్చున్ ఫో! ఫో! పోయెడి వాడి పోగాలము ఎవరు ఆపగ నేర్తురే....! |
| 58. | నీ పోగాలమున్ పొటమరించె పోయెదవేమి పోవుగాక, నా పదములకై పలవరించన్ అలమటించుచున్<br>అలసట చెందక పది నూర్లలో నొక్కడు వచ్చు మంచి ముత్యమై వాడికి పోయిత్తు కైవల్యం నీకేల నిత్తు సత్తు<br>అసత్తు తెలియని సద్గుణాగ్రణి....! |
| 59. | పుత్తడికిన్, ఇత్తడికిన్ భేదము తెలియని అజ్ఞానివి! ఏ చిత్తడి నేలలో ఇత్తడి<br>ఇడుముల పడుచు అలమటించిన నాడే కల్గున్ ఫో కనువిప్పు....! |
| 60. | మనిషివి ఆరు మూరలే గాని అబ్బబ్బో! నీ అహంకారం అంబోధిని ముంచున్<br>నీవేనాడు నామాట ఆలించితివవుర నా ఆలనన్, పాలనన్ అందని పరమ నిర్భాగ్యుండవు....! |
| 61. | ఏ తపస్సుల్  చేయంగ వలదు నీ తామస గుణము వదిలినన్ వదిలింతు నీ పాప కర్మలన్<br>రజోగుణంబు దహించి రగిలించున్....! |

| | |
|---|---|
| 62. | ఈర్ష్య, అసూయ, అనృత దోషముల్, దుశ్చరిత దురహంకారముల్, నీ కేటికి ఫో! నవి నట్టేటన్ వదలకున్న నిన్ ముంచున్ నిన్ నిలువున ముంచున్....! |
| 63. | కనువిప్పు, ఏ నాటికిన్ కల్గని నీ జపములు తపములు నిన్ ముంచుట గాక నీ ధరింజేరిన వారిని దరిద్ర దామోదరున్ చేయు నీ అవగుణములు అర్థిన్ కలిపి వ్యర్థుండవు గాక....! |
| 64. | తుది నిన్ను జేరి సద్గుణముల వర్ధిల్లిన నాడె, "సత్ తనయా!" అని తనివి తీరన్ నే పిలుతున్ కాదే....! |
| 65. | జప, తపముల చాలించుము తప తప తడి గుడ్డల మడులన్ సిగముడులన్,<br>నీ సింగారంబున్ యతి వేషములన్ వేయక నన్ను చేరంగ చేయు మార్గము గాదే? |
| 66. | లోకులన్ ముంచుచున్, కుత్తుకలు దెంచుచున్ నగర సంకీర్తనల్ అదురు లేక చేయ<br>లోకుల కన్ను కప్పుదువే గాని, ఔరా! లోకేశుండైన నా పాలన్ నీ పాడు పనులు పడక యుండునే? |
| 67. | పుణ్యమున్ పరి పరి చేయమని నే చెప్పంగ లేదే! నీ పరిధిలో నీ విధి ననుసరించి నీవు బ్రతుకు సాత్వికతన్ అది పాపమున్ చేయక బ్రతుకుట కాదే! బ్రతుకు సార్థకతమౌన్....! |
| 68. | పవిత్రత నందిన మనసున్ పరిశుద్ధుడవై "పరమాత్మ రా! రా!" అని పిల్చిన నీ పిడికెడు మనసు నందునన్ వొదగనా నేనో చిన్ని పిట్టనై....! |
| 69. | పరమార్థంబు కానగ లేక సల్పు భజనల్, సంకీర్తనల్, కాషాయాంబరముల్ కట్టినన్ నీ కపటపు బ్రతుకు మెచ్చి చేర్తునా నా పదములు, నే అణుక్షణంబు నిర్నిమేష దృష్టులన్ ఓ దుష్టుడా! కాంచు చుంటినే....! |
| 70. | దుశ్చరితల్ మాని అహరహరము హరహర, శంకర, శివ శంకర, శంభో అనినన్ ఆ కైలాసమే వంచి..<br>నీ ముంగిట తెత్తున్....! |
| 71. | కాళహస్తీశ్వరునికి ఆ కాళంబు చేసిన నవరత్న పూజలు, మదగజము చేసిన తామర మందార నవ సుమమాలికల పూజలన్, ఆ సాలీడు అల్లిన బూజులన్, గూడులన్ పూజగా గైకొన్న నేను కాదే! ఒకే పూజగా గైకొన్నది నేను కాదే....! |
| 72. | రత్నాలు, రాళ్ళైనన్, కనకాలు, కానుకలు, పిచ్చిపూవుల్, బూజులన్, గాజులన్ ఒకరీతి గాంచేటి ఏకదృష్టి నాది, ఏకాంబరుడ నేను నా సముడ, నా సఖుండ నా సముఖ మందగన్ చరించ దలచినన్ తరించ నా సరితూగు గుణముల్ వర్ధిల్లు సమవర్తివై....! |
| 73. | అక్కునన్ జేర్చి నా పక్కగన్ కూర్చి బ్రహ్మవై దోపించ, బ్రహ్మండమునకు నిన్ను<br>పట్టభద్రున్ జేతు పట్టవే యింక శ్రీనాథు పదముల్ దోషరహితుండవై....! |

| | |
|---|---|
| 74. | అశాశ్వతమైన బ్రతుకునన్, శాశ్వతమనుచు తనువుల్ తల్లడిల్లు<br>తటాలున వచ్చు తటిల్లతలై మరో జన్మన్, కను మరుగునంతనే....! |
| 75. | చిరకాలము జీవింప నేర్తురే చిరంజీవులై మీ పాపపు బ్రతుకుల్ మరింత చిక్కున్ పడన్<br>దుశ్చరిత్రల్ పదే పదే చేయగ తనువుల్ ఇంక తర తరాలు నిల్పన్, తుచ్ఛమౌ కోర్కెల నేల కోరెదవు? |
| 76. | స్వచందమౌ మరణంబు వరంబు కోరిన ఆ నాటి భీష్ముడే తరముల్ మూడు బ్రతుక తనువుల్ దుర్ఘరమంచు<br>అసువుల్ వీడెనే నలుసువైన అలుసున్ ఆలోచనల్ ఏల చేసెదవో పది కాలముల్ బ్రతక నేడ్చెద వెందుకో? |
| 77. | నీ పాపము పర్వతాగ్రము నంద.... పాకుడు బండల కొండవై, దుర్ఘరంబుగా<br>నేలన్ వేల ఏళ్ళుం బ్రతికినన్ మోక్షమున్నదే! పాపి, చిరాయువు  నటందురు? |
| 78. | పుణ్యుండు.. తా చేసిన ఏ కొద్ది పాపంబున్ పరిహరించి సుంతకాలమే నిల్చు ధరిన్, పది మందిన్<br>మెప్పించు పది గడియల బ్రతుకునైనన్....! |
| 79. | పరమ పదము చేరని బ్రతుకు లెందుకో పదిమందిని బ్రతికించలేని కరము లెందుకో<br>మంచిని చూడలేని నీ నేత్రద్వయం బెందుకో..? పుణ్యంబులు సేయగ అరగదీయని కాయంబు కాయమా? |
| 80. | పరంధాముని చేరని నీ బ్రతుకు బండౌ, కొండౌ, అండన్, నీ అండన్ ఆది పురుషుండన్ నే ఉండన్....! |
| 81. | గుణంబు లెన్ని చెప్పినన్ గుడి ముందట నిల్వంగ లేవు దొమ్మరి గుడిసెలన్<br>దూరేటి నీ గొంతెమ్మ కోర్కెల గనిన్ దొమ్మల గుండు వవుదువని తలంచితినే....! |
| 82. | నీతుల్ ఎన్ని చెప్పినన్ పన్నీటిన్ చిలకరింప సూకరమ్ముపై సంతసించునా, ఇసుమంతైనన్!<br>కోతికిన్ కొబ్బరి కాయనిచ్చినన్ కొట్టి తినగ నేర్తునే? |
| 83. | పట్టన్ నోటికి పెట్టంగ లేనంచున్ పట్టక తిరిగి నట్టులు, నీకిప్పట్టున తప్పెట్లు మోయించినన్ వినని<br>చెవిటికి సంగీత రాగంబుల్, లయల్.. చెప్పి, చెప్పనట్లు చరిచి నట్లాయన్....! |
| 84. | సత్య గుణంబు కల్గిన సత్వరమే నను చేరు సంశయమేల సరళత్వమున్ సదా సుశంపన్నను సత్యగుణమున్<br>దేవత్వమును నింప స్వయం ప్రకాశితమైన దేవుని కూడి లయించ రయమున రమ్మా....! |
| 85. | రజోగుణమునన్ మానవ యోనులన్ మరి, మరి జన్మించి మరి వెనుకకు నేల బోదువో? |
| 86. | ఈ లీలన్ పరమాత్ముని పరమ మాయన్ ఛేదించన్ అవతారంబుల తరంబులన్ తరించగలేక వైతరణిన్ గోడు<br>గోడుమని నేడ్చుచు ఈతన్ లేని బ్రతుకున్  ఈసురోనన ఆ ఈశ్వరుడొచ్చి కావునే....! |
| 87. | డొక్కన్ శుద్ధిగ పది ముక్కల్ పరమాత్మున్ ఏ ఒక్క గడియనైన చింతలన్ చెంతకు జేర్చి నీ బ్రతుకు నిశ్చింతన్<br>కల్గించన్ నే నా ఆశ్రిత మందారుడన్....! |
| 88. | మనుజ జన్మ నెత్తిన మాధవున్ జేరు యత్నము సేయక మనుజులం దరియింప నిన్ |

| | |
|---|---|
| | దహించు పాపముల్, నా దరికిన్ జేరు దారిన్ సనలేని దారిద్ర్యమున్ పడితిరే....! |
| 89. | తమో గుణంబులన్ తనియగ లేక తనువుల్ తరియించక మార్గం ఉందే!<br>నీచ యోనులన్ ఏ జంతు జాలంబులన్ పుట్టినన్, గిట్టినన్ నొక్కటే....! |
| 90. | ధరణిన్, ఈ కరణిన్ బ్రతుకుల్ వ్యర్థంబౌ, కర్మల్ కరిగించుకొన్న మరు జన్మకైన ఆ కమలాకాంతున్ జేరుదురు..! |
| 91. | నా దరికిన్ రా తలుపున్ కల్గెనేని నీ తనువున్ తరియించ తలంపున్నదేని<br>తరలి రా.... నా మసీదు చేర తలుపుల్ తెరిచే ఉంచితి....! |
| 92. | నా పిలుపున్, నీ మదిన్ తట్టి తట్టి.. ప్రేమన్ కొట్టి పిలిచితి, నా పిల్లంగ్రోవి పిల్పుల్<br>నీ ఉల్లం అలరింపగలదు అందందు పరమాత్మన్ ఎందెందు వెదకగలవే? |
| 93. | నీ ఆత్మన్ నే నవుదు అర్పణ సేతువేని సర్వం భగవాదార్పిత మంటివేని<br>ఆ గోవిందుడే నీ ముందర ముదమున్ నిలుచున్....! |
| 94. | కాయము అరగదీయ కడు మంచిపనులకున్ రాదే పుణ్యంబు, చందన చక్కన్ నరగదీసినన్ అరిగిన కొద్ది సుగంధ పరిమళముల్ పంచు పంచు పదిమందికిన్: ఎంచి సేయుమా, నీ కాయము పుణ్య కీర్తులన్ మించి మంచి పదిమంది నలరించన్....! |
| 95. | ఎంతటి సుఖ సౌఖ్యంబులన్ నుంచి పెంచినన్, మింటిన్ కలుసు దేహము లేక మంటన్ కలియు ఒంటి స్తంభపు మేడంపై పరమ యోధాను యోధులు, పంచవేదానువాదుల్, పుణ్యపురుషుల్ ఆ పరీక్షిత్ నుంచి బ్రతికింప నేర్చిరే? |
| 96. | కాలము పసి నిమ్మపండున్ మిన్నాగై కాటున్ వేసె కాలమున్ గలిసిరే కీర్తి చంద్రికల్ మిగిల్చి....! |
| 97. | కనుకన్ కను కను...ఈ కాయంబున్ పన్నీటిన్ పోసి స్నానింప చేసినన్<br>పంచ భూతములన్ కలవక పోదు, అమృత పాన మొనరించిన మేధావులైన<br>అసువుల్ నిల్పగ లేరు కాలగతి గమనంబుల్ మార్చగ, మాధవుడైన వొప్పునే? |
| 98. | క్షణికంబైన బ్రతుకునన్ క్షణక్షణము ఇంద్రియ వాంఛల్<br>క్షణికోద్రేకముల్ నిన్ రౌరవ నరకాదులన్ బడవేయున్ నరుడా....! |
| 99. | అరక్షణమైనన్ నీ మానస సరోవరంబునన్ సరళితము జేసీ నిల్పుము నా నీరజాక్షున్....! |
| 100. | అవనంతన్ అక్షిన్ జేసీ, నిన్ జేర్చుకొందు నా అక్షయ కుక్షిన్<br>పరమేశున్ స్తుతి చేయ అక్షయ పుణ్య లోకాలన్ నిత్తు పరవశించి పాడుము....! |
| 101. | పదకైవల్యము నంద నీ వందున్, ఏ విందున్, నీ ముందున్ గోవిందున్ |
| 102. | అర్ధరాత్రైనన్ నీ మొద్దు నిద్దరకై ఆవలింతల్ వచ్చిన నోటికిన్<br>నే అరటిపండొల్చ నోటబెట్టి మ్రింగ నేర్పితిన్? మ్రింగుడు పడవా, గోవిందుని పసందైన సంభాషనల్....! |

| | |
|---|---|
| 103. | ఆదికిన్ అనాది పురుషుండ నే సనాతనుండ, నే నాది పురుషుండ నా దగు మూలము అనాదికిన్, అనాది<br>అనాది మూలమున్, ఈ మూలమునకున్ శాఖలు బ్రహ్మ రూపముగా నిల్చిన సంసార వట వృక్షంబు....! |
| 104. | నానా వేదముల్, నానావట పత్రములై వికసించగన్ — ఈ సంసార వృక్షంబు శాఖోపశాఖలై విస్తరిల్లెన్....! |
| 105. | ఈ విశ్వముల మూల పదార్థములను నీ మతిన బీజంబులై నాటు అవుదువు వేదార్థముల్ తెలిసిన<br>వేద పండితుడి కన్నన్ మిన్నన్....! |
| 106. | ఈ సంసార వటవృక్షంబునకున్ త్రిగుణమయమైన జలముల్ ప్రోక్షణల్ చేయ విషయ భోగప రచనల్, చిగుళ్ళై<br>దేవ, మానవ, అసుర శాఖలన్, ఊర్ధ్వ అధోగతులన్, అధోభాగముల నెల్ల వ్యాపించి ఉన్నది సర్వవ్యాప్తియై...! |
| 107. | ఈ మానవ లోకములన్ కర్మాది పగిది భంజించు అహంకార, మమకార వాసనా విషయరూపముల్<br>నానా వేళ్ళ ఊర్ధ్వాధో భాగమందలి సమస్త భాగములై వ్యాపించెనో జగతి సమస్తమున్....! |
| 108. | ఈ సంసార వృక్షమున్ ఈ గతి నీ మనసునకు గట్టి స్వరూపమై దోచ<br>ఈ రీతిన్ చెప్పితి: ఏ రీతిన్ దానిని తేరి చూడంగ లేవు....! |
| 109. | ఆద్యంతముల్ లేని అంబోధిని దాటి తేరం చూడగరాని అంతున్ తెలియలేని<br>లోకాలోకాలన్ దాటి చూడు స్థితి నరులు అందగలేరు |
| 110. | అందుము ఈ నంద నందున్ చెప్పిన గీత రసామృత గుళికల్ మ్రింగుదువేని<br>మ్రింగుడు పడు ఎట్టి వేదాంతమైనన్, వేదము లేటికి నీ కర్ణభేరిన్ ఖండించగన్....! |
| 111. | కర్ణపేయములని తలచిన నాడే .. నీ కర్మ ఫలాపేక్షల్<br>ధర్మ ధర్మాంగముల్ పరిపక్వత నందిన మనసుకే చెఱుకు రస సోనలై గ్రోలుట కాదే....! |
| 112. | అందుము ఈ నంద నందున్ పొందు.... బహు పసందైన విందున్ నా దగు మాటల్<br>మణిమయ పేటలై — నీ గళమున్, నే నేర్చి కూర్చుదున్ నచ్చిన రీతిన్ చెప్పి అదిన్ నీ ఇచ్ఛ పగిది....! |
| 113. | నువ్వే వేళ ప్రేరితుండవై వచ్చితివి కాని అన్యము గాదే! చెప్పనదా వేదాంతము<br>నే చెప్పిన వినకుండెదవా! అది నీ జీవిత సరిదిద్దగ రాదు, అంతము కొచ్చున్...! |
| 114. | చెప్పిన ప్రతి ముఖ్యాంశము అర్థము అయ్యెడి పరిన్ — చెప్పితి<br>అర్థము గాకున్నన్ చెప్పుము అర్థమయ్యెడి రీతిన్ — మరి మరి చెప్పెద ముద్దుల తనయా...! |
| 115. | వత్తిత్తుల్ తిందువానన, ఆ బసవన్నపగిది — తలలు ఊపినన్ — తత్వమిది — అనర్థము తెచ్చు నీకు అర్థము<br>వ్యర్థము గాకున్న అర్థ అర్థాంగముల్ అడుగు...! |
| 116. | అడుగడుగున చెప్పెద —నిన్ అట్టడుగున నుంచి అధోలోకంబులన్ జాపి<br>ఆపై నీలాకాశము వలను దాటించి నాదగు స్వస్థానము చేర్పంగ నా ఇచ్ఛన్...! |

| | |
|---|---|
| 117. | కనకన్ కను కనువిప్పు కను కానగ రాదేది నీ మనస్సు సత్సంకల్ప సిద్ధిన్ అందన్<br>కానగ నేర్తువు ఆ కమలాకాంతున్ నీ చెంతన్, నీ చిటికిన వ్రేలు పట్టి చింతల్ బాపి నడిపించుటకే<br>వచ్చె, జ్ఞానివైనన్ జ్ఞాననేత్రములుంటే నా కంటే నిన్ చేర్చుట కెవరన్నా మిన్న...! |
| 118. | అందన్ అహంకార, మమకార వాసనా రూప మూల మూలల్ సంసార రూప అశ్వత్థ వృక్షమునన్ బోల్చు..<br>ధృఢ వైరాగ్యమను ఆ శస్త్రాస్త్రములన్ సంధించి ఖండించిన — ఆపై పరమపద రూపుని జేరు మార్గముల్<br>సమరీతిన గాంచు — అన్వేషణ కది మొదటి మెట్టు...! |
| 119. | ఏ పరమేశ్వరు పాదారవిందములన్ జేరి పుణ్యపురుషుడు తిరిగి సంసారమున పడదో<br>ఆ అనాది నారాయణుండకే శరణాగతి చేసి నమస్కరించిన నేనున్ గాచెద...! |
| 120. | నీకున్ తెలియచెప్పుటకు చెప్పెద నే ఆదినారాయణుండన్ — నీ సాయినాథుండనే...! |
| 121. | నీ సాయినాథుండన్ — అన్న అనుచున్నన్.. నే నీ యందున్ననంచున్, అలక్ష్యము చేయకుమా<br>ఎక్కడన్ బంధమున్న నే అక్కడనే బంధితుడగాను నే నాది రూపుండనై మార్గము జూపింతు...! |
| 122. | పరిశ్రమ చేయక తప్పదు పలువపై తప్పించుకొన పలు మార్గములు అన్వేషింప<br>నే ఒక్కన్ దోవ చూపింప నా పక్కన జేర్ప నిన్నర్హుండ చేయ...! |
| 123. | ఇంతల్ చెప్పినన్ పక్కంచూపులు, దొంగ దారులు పట్టి చూచెద వేని మట్టు పెట్టెద...! |
| 124. | సర్వం నారాయణుడంచు నీ కర్మ ఫలములన్ అర్పించి — సర్వస్య శరణాగతి<br>చేసి — మనసా, వాచా నన్ తలచితివేని తరింప జేతును వైతరణి ముందున్...! |
| 125. | నీ మానసమందున మాధవు నిలుపు నిల్పకు మోహముల్<br>ఆసక్తుల్ గనగ విషయా శక్తుల ముందు నిన్, ముద్దు మోహనున్ ముదమార కనగన్...! |
| 126. | శక్తిన్ పెంచుకొను ముద్దు మోహమున్ నీ హృదయారవిందము నే అనుక్షణమున్<br>ప్రత్యక్షమై అనుసరణీయ మార్గముల్, నిన్ అశక్తున్ జేయింప నేర్తునే తన పిల్లం గ్రోవి పిలుపులన్...! |
| 127. | తేలిక మార్గములం గన.... తేలికౌ నీ మనసు తేట తెనుగున కరిగించి చెప్పితి కఠిన శిలలు పగిది<br>కట కట పడు కర్మ సిద్ధాంతముల్...! |
| 128. | ఇది విధి నంచు గ్రహింతువేని నిరతము నిరంజనున్ కాంచగ గలవే!<br>విధి నిధినంచున్ కలతం పడితివేని నీ నష్ట, కష్ట, దుఃఖిత, దుఃఖముల్ దాటి తరింపగ లేవు...! |
| 129. | ప్రారబ్దమున్ నీ ప్రాణి గిల గిల తన్నుక జచ్చున్ చచ్చినన్ సుఖాంతము కాదు నీ ప్రారబ్దముల్ మరింత కొని<br>తెచ్చుక అనుభవించుటకై మరి పుట్టన్, గిట్టన్, ..ఆది, అంతము లేని ఈ సంసార వట వృక్షము నందున్...! |
| 130. | కొమ్మల్, శాఖల్, ఆకుల్, రెమ్మల్, ఫలముల్, కాయల్, పిందెల్ ఏ పగిది ఏవి ఎందుకు, ఏ ఘడియల్<br>రాలునో, చిగురించునో ఆది నీ కర్థం కాదనుచు అర్థముల్ చెప్పంగ వ్యర్థము పుచ్చన్ ఘడియల్...! |
| 131. | నే చెప్పిన దింత వరకు చెప్పిన పాఠముల్ మొత్తం చెప్పంగ నేర్వకున్నన్ |

| | |
|---|---|
| | అర్ధము వడియ కట్టి ఓ వీసము పొలైనా చెప్పుమా విని ఆనందింతున్...! |
| 132. | తరించు మార్గము తర తరముల నుండి నీకు లేదు ఫో కదిలిన ఆ తరముల్<br>ఆ తరగతి విద్యార్థుల్ తరలి తరముల వెనకన్ నా ముందుట కొత్తురు నీ తరగతి నందుకే...! |
| 133. | తరలింప బడలేని తెలివి తక్కువ విద్యార్థిన్, తప్పించుకొనగ లేని నే ఉపాధ్యాయుడయి నందుకే<br>తరలి పొరలి నవ్వి ఏడ్చినన్ తర తరముల నుండిన్...! |
| 134. | చదివిన తరగతి చదివిన ఊరుకొందురే నీ తల్లిదండ్రుల్.... నీ తరగతి ఉపాధ్యాయులకే అది తలవంపు నంచు<br>వీపున తాటన్ గొట్టి తరలింతురు తరగతిన్...! |
| 135. | తప్పించుకొన్న నీ తరగతి ఉపాధ్యాయుని కంటెన్.. మీ ఉన్నతి నెంచి తరిగిపోయిన క్షణాలన్ వగ వగ<br>తరలి వత్తు.. క్షణాలకున్ అనుక్షణీయమైన అశనల ముప్పిరి గొనుముందు చూపునన్ తరతమ భేదము లెంచక<br>తమ తరగతిన్ దాటించ జూచితి, ఉత్తమోపాధ్యాయుడనై...! |
| 136. | తరతరాలుగా తరుణోపాయంబులన్ బోధించితి బోధనాంతకుడనై<br>ప్రేమన్ రంగరించి ఉగ్గులన్ పోసితి జోల పాటలన్ ధర్మాల కర్మాల ఇష్ట దైవమున్...! |
| 137. | తండ్రిగా నీ ఉన్నతిన్ కోరితి ఉన్నత శిక్షణల నిచ్చి, వోర్చితిన్, కూర్చితిన్ సర్వము ఎద్దువలె<br>నిల్చెదవేలా? నిన్ గాటకు గట్టి గ్రాసము మేపితి వ్యర్థముగన్...! |
| 138. | మడి దున్నక బ్రతుకు నీ  బుద్ది మాంద్యము వదులునందాక మరి మాటన్ ఎత్తన్ చివరగ నొక సుద్దు చెప్పెద<br>వినుమీ! అర్థంబు గాకున్నన్ ఇక వ్యర్థంబౌ బ్రతుకు నీ దేహమే నొక దేవాలయంబుగా తలచి<br>పరిశుద్ధత చేయన్ — ఆ జీవాత్ముడు పరమాత్మయై నీ దేహమున్ భాసిల్లగ వచ్చున్...! |

## (6) (27-11; తొంబైవ రోజు)

| | |
|---|---|
| 139. | భగవంతుడ నాకేమని పలువురితో గర్వించి నే పలకగ లేదే! పరుడైనను, నరుడైనను, పశువైనను పక్షైనను,<br>పరమాత్మ సృష్టించు పలకగ వస్తి నీ పదముల చెంతన్...! |
| 140. | పరికించి చూసినను పరిపూర్ణులైన వారు పలుకరు నిండు కుండలై! పరికించన్ పూర్ణత లేని మానవుల్ నట్టిట్టు<br>నడయాడుదురే తామేదో నారాయణ కన్న అధికుడంచున్....! |
| 141. | నీ వెన్నన్నన్, అన్నన్నా నాకేమన్నా! ఏ కొరవన్నా! కొరగాకన్ కొరవులాచు ఇల నిల్చితిరే అపనిందల్ వేయన్..! |
| 142. | రక్షింతు నంచు నీ ముందట కొచ్చినందునే, నే దక్షిణ కోరితినంచు దారికొచ్చిన వారి దండింతుననుచు...<br>చెవిటివై చెవి కొరుకుక్కేటికీ?  చెఱకు తీపెరగని కుక్క చొప్పున కొట్టగన్ సత్యము పలక నేర్చునే..! |
| 143. | ఒకే సూర్యుడు, ప్రత్యక్ష శ్రీమన్నారాయణుడు సమస్త జగతికి అఖిలాండ జ్యోతియై ప్రసాదించు వెలుగులన్<br>సాక్షిగ నేనొకే జగత్ శక్తినై ఒక్కొక్కరే పగిదిన్, ఒక్కొక్క పేరున్, రూపున్, ఏ భావంబు భావింతురో |

| | |
|---|---|
| | ఆ భావంబు గాతు, బ్రోతు నే భావన్నారాయణుండనై...! |
| 144. | భవమున్ దాటించ బహు కష్టముల్: కన్నీళ్లైనన్ కార్చి, మునుగుదువే కాని నా కాళ్ళన్ పడ కనపడదే దారి...! |
| 145. | రోజుకు గడియ లెన్నైనన్ గడి గడిన్ తింటున్, తాగుతున్ వదరు బోతువై పడవే<br>విషయ వాసనల్, నీ మదికిన్ గడియం బెట్టి, నీ గది నందు నిల్పు నన్నొక క్షణమైనన్...! |
| 146. | విషయ వాసనలతో గడియల్ ఎంత గడిపినన్, క్షీణించు జీవిత క్షణక్షణముల్<br>పక్షిం వలె నీ కుక్షిన్ నింప చేరెద వెపుడు నా దిశకున్, దిక్కుంలేని పక్షి వవుదువే...! |
| 147. | దిన దినములు, బహు దినములు గడిచినవి గడువం బోవు ముందర దినముల్<br>అక్షయమౌతున్ దినమున నొక్క క్షణమైనన్ దిక్కంచు నను నమ్మవే...! |
| 148. | క్షీణించెడి ఆయుషుల్ క్షీణించును: నమ్మి నాదగు భక్తు వవుదువేని అక్షయమౌ కీర్తి చంద్రికలు భువిన్ నిలవ చిరంజీవులై! |
| 149. | క్షీరసాగర మూర్తిని, క్షమా మూర్తిని నీవేపగిది వర్తించినన్<br>శరణాగతి చేయ క్షమించి హత్తుగొందు నా వక్షస్థలమున్...! |
| 150. | కనుకన్ కను కడచిన కాలమున్..నా దగు తల్లి యశోద, కడచిన జన్మల గొల్ల భామయై పిల్లడి అల్లరంచున్, పిల్లడౌ శివార్చనన్, భరించక శివున్ గిరాటు వేయగన్, ఎక్కి ఎక్కి ఏడ్చిన బాలుని భక్తికి మెచ్చి, అక్కుం జేర్చి, పరమేశు నొక్కం ప్రేమన వరములీయ ముక్తిన్ కోరె 'తల్లి తెలియక లింగము పడదోసినది, పాలించి క్షమా భిక్షిమ్ము తరింప జేయు తల్లి' నని వేడె ఆనాడు...! |
| 151. | తా చేయని పూజకై పుణ్యములందె.... బాలుని పూజ కాంచిన అదృష్టమునకున్<br>నా తల్లియై, మరు జన్మకు, యశోదయై తరించె తలపులు నీ తలపుకు తెచ్చితి తరుణంబున్...! |
| 152. | తా చేయని పూజకై అందె కైవల్య పదముల్: నా తల్లిగా వచ్చి, పెంచి నా చిన్ని పదములు తనపై నడియాడ తరించె తా యశోదయై...! |
| 153. | ఇరువది నాలుగు గంటలలో గంటకు అరగంట అరగంటలో అరక్షణమున్<br>మానస మందు నన్నిల్పిన కైవల్యము చేర్చక కాలదందునా...! |
| 154. | జగ జ్జగములకు చిక్కని చిన్ని కృష్ణున్ చిక్కితి నా తల్లి చేతలకున్ చిక్కితినంచు నెంచి రోటికి కట్టన్<br>చిక్కెదనే ఏనాడు, చిక్కితి నా తల్లి మమతల నెంచిన్...! |
| 155. | మట్టిన్ తింటినంచు మరి దండించగ వచ్చె: ఆ మాయన్ ధ్రుంచిన్<br>నోటం మట్టి పెట్టలేదంచున్ విశ్వరూపము నా నోటిన్ చూపితిన్...! |
| 156. | చేసిన పూజ చిటికెడంతయినన్ — చిక్కని కృష్ణుని చిక్కించుకొని, ఎత్తి ముద్దాడి పెంచన్, దండించన్, ముదమున ముద్దలు పెట్ట, రాగమున అనురాగ మూర్తియై పరవశమవుచు<br>మురళీ మోహను పెంచ ఎంత పుణ్యం బొచ్చనే...! |
| 157. | పిలిచి ఈ శిరిడీన నిలచి ప్రతిక్షణమున్ నీ దృష్టి నా పాదముల నిలప |

| | |
|---|---|
| | నా దృష్టిన్ మీ అందె నిలిపి నిత్తున్ నా కృపాదృష్టి సర్వవేళలన్...! |
| 158. | గడచిన క్షణములు గడియ గడియకు చెప్పి, గడిచెడి గడియల్ హరించ కాలము లేదిక<br>ఈ హరి వచనోక్తుల్ విని తరించ వినమ్రుడవై రా! రండనుచున్ నే వినతుల్ చేసితిన్...! |
| 159. | కాయం కరిగిపోయె! కాలపు విలువల్ తరిగి పోయె!<br>తరలెన్ తరముల్ తరియించు తరుణమే, తనయుడా, ఎప్పటి కొచ్చున్...! |
| 160. | ఎప్పటి కపుడు తీరిక లేదంచు ముప్పొద్దులు గడిపెదవు: గడిచిన<br>తరములు ఎన్నో! హరి పదముల నెంచ క్షణమైన తీరిక లేక యుంటివే...! |
| 161. | పదే పదే చెప్పన్ చెప్పెడు అవకాశం మూడు దినంబులే, ముగింపు కొచ్చె<br>ముచ్చటన్ ఆలించక పాలించక నా పదములన్ అందగలేవే...! |
| 162. | దత్తున్ మరో రూపెత్తినన్ మమతా మూర్తిన్ గాంచగ లేవంచున్<br>ఎక్కెక్కి ఏడ్చినన్ తరములన్ వెనకకు తిప్ప లేవిక, నవతారంబునైనా ప్రేమావతారంబు నిల్పి తరించవే...! |

ॐ ॐ ॐ